శ్రీ విశ్వావసు (?) 

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం 26 నవంబర్ 2023 పేజీలు 8




# తెలంగాణలో బీజేపీ గాలి వీస్తుంది





- భారత ప్రధాని నరేంద్రమోడీ
- సకల జనుల సౌభాగ్య తెలంగాణ నిర్మాణమే లక్ష్యం
- మోడీ గ్యారంటీ అంటే.. గ్యారంటీ పూర్తి చేయడమే...
- గోవర్ధన్ యోజనా పథకం అమలుకు సిద్ధం
- బిఆర్ఎస్ కు ప్రాజెక్టులు ఏటిఎమ్ లాంటివి




కామారెడ్డి, నవంబర్ 25, సూర్య :తెలంగాణలో బీజేపీ గాలి వీస్తుందని భారత ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. కామారెడ్డి నియోజకవర్గం సకల జనుల విజయ సంకల్ప సభకు శనివారం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. నా కుటుంబ సభ్యులరా ...తెలంగాణకు వచ్చినప్పుడల్లా ఇక్కడి ప్రజలకు ఎన్నో ఆశలు, ఆశయాలతో కనపడడం చూసాను. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత కూడా ఆ ఆశయాలు ఇప్పటికీ నెరవేరలేవని మీకు దక్కాల్సింది దక్కలేదని ప్రస్ఫుటంగా మీ కళ్ళలో కనిపిస్తుందని ప్రధాని మోడీ అన్నారు. కానీ ఇప్పుడు ఇక్కడి ప్రజలు 9 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో విసిగిపోయి ఉన్నారని ఇప్పటికీ అభివృద్ధి ఫలాలు లేక స్వేచ్ఛ, మార్పు కోరుకుంటున్నారని తెలుస్తుందని, అదేవిధంగా 7 దశాబ్దాలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పాలనలో కూడా మార్పు లేదని , దీని నుండి కూడా విముక్తి పొందాలని అనుకుంటున్నారని అందుకే ప్రస్తుతం బీజేపీ పాలన అవశ్యకమని తెలుసుకున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశం మొత్తం బీజేపీ గాలి వీస్తుందని అందులో అన్ని పార్టీలు కొట్టుకుపోతాయని, తెలంగాణలో కూడా బీజేపీని భుజాన ఎత్తుకొని గెలిపించుకోవాలని అన్నారు.

**సకల జనుల సౌభాగ్య తెలంగాణ నిర్మాణమే లక్ష్యం**

సకల జనుల సౌభాగ్య తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా మేము ముందుకు సాగుతున్నామని జాతీయ రాజకీయాలలో మా ట్రాక్ రికార్డ్ ప్రజలందరూ చూశారు. బిజెపి పార్టీ ఏది చెబుతుందో అది చేసి తీరుతుందన్నారు. ఆర్టికల్ 370 రద్దు చేస్తామన్నాము రద్దుచేసి తీరాము. త్రిబుల్ తలాక్ రద్దు చేస్తామన్నాం రద్దు చేసి తీరాం. మహిళలకు చట్టసభల్లో 33% అన్నాం చేసాం. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామన్నాము చేసాము. అన్న మాట ఎప్పుడూ నిలబెట్టుకున్నాము. అలాగే రామ మందిర నిర్మాణం చేస్తామన్నాము చేసి తీరుతున్నామన్నారు. తెలంగాణలో పసుపు బోర్డు అన్నాము చేసి తీరాము. ఆదివాసుల కోసం సెంట్రల్ యూనివర్సిటీ అన్నాము చేసాము. బిజెపి ప్రభుత్వము మీకు ఇచ్చిన హామీలను నెరవేర్చిందని అన్నారు.

**మోడీ గ్యారంటీ అంటే.. గ్యారంటీ పూర్తి చేయడమే...**

మోడీ గ్యారంటీ అంటే గ్యారంటీ నెరవేర్చడమేనని అన్నారు. తెలంగాణలో బీసీ సమాజానికి ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు పలుకుతున్నారు. కావున తెలంగాణలో బిజెపి బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని బిసి సీఎం చేస్తానని చెప్పింది బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులను కూడా మంత్రులను చేసింది బీజేపీయే. ఈ దేశానికి ఒక బీసీ ప్రధానమంత్రిని కూడా చేసిన పార్టీ బిజెపి మాత్రమేనని అన్నారు. ఈరోజు ఈ కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీలు బీసీలకు దళితులకు ఏమీ చేయలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రిని

మిగతా 2వ పేజీ లో...

## తెలంగాణ ప్రజల్లో గుండెల్లో నేనున్న - బోధన్ జయభేరి యాత్రలో రాహుల్ గాంధీ





**ఎడపల్లి, నవంబర్ 25(సూర్య న్యూస్)** బోధన్ లో నిర్వహించిన కాంగ్రెస్ జయబేరి యాత్ర లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో దొరలకు ప్రజలకు మధ్య యుద్ధం జరుగుతుంది మీరు ఏవైపున్నరు అన్నారు. రాష్ట్రం ఏర్పడ్డాక ప్రజల తెలంగాణ వుంటుందనుకుంటే కుటుంబ పాలన సాగుతుంది అని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టి లక్ష కోట్ల కుంభకోణం చేశారని, తెలంగాణ ప్రభుత్వం ధరణి రూపంలో 30 లక్షల మందికి అన్యాయం చేశారన్నారు. కెసిఆర్ ధరణి తీసుకొచ్చి ప్రజల భూములను తన అనుచరులకు కట్టబెట్టారనీ, మళ్లీ కెసిఆర్ ప్రభుత్వం ఏర్పడితే వున్న భూములను లాక్కుంటాడని తెలిపారు.

కెసిఆర్ నువ్వు చదివిన పాఠశాల, యూనివర్సిటీ నీ కట్టింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం

మిగతా 2వ పేజీ లో...

## బీజేపీ ఇచ్చినా మాట మీద నిలబడుతుంది





**బీజేపీ అభ్యర్థి ధన్ పాల్ సూర్యనారాయణ**

నిజామాబాద్, నవంబర్ 25( సూర్య న్యూస్) నగరం లోని 22 వ డివిజన్ లోని మహాలక్ష్మి నగర్ నుంచి బీజేపీ అభ్యర్థి ధన్ పాల్ సూర్యనారాయణ ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లుడుతు బీజేపీ ఇచ్చిన మాట మీద నిలబడుతుంది అన్నారు కేంద్రంలో అనేక పథకాలు మోదీ ప్రభుత్వం ప్రవేశ పెట్టింది అన్నారు కెసిఆర్ మాయమాటలు నమ్మి యువత మోస పోయింది అన్నారు దళిత ముఖ్య మంత్రి అని చెప్పి మోసం చేసింది అన్నారు నిరుద్యోగ యువకులకు 3016 అని చెప్పి మోసం చేసింది %ఎతీం% ప్రభుత్వం కదా అని ప్రశ్నించారు ఇలా అన్ని వర్గాల ప్రజలను మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలని మభ్య పెట్టారు అన్నారు ఒక్కసారి

మిగతా 2వ పేజీ లో...

## తెలంగాణ ప్రజల్లో గుండెల్లో నేనున్న - బోధన్ జయభేరి యాత్రలో రాహుల్ గాంధీ



అని, విమానాశ్రయం, ఔటర్ రింగ్ రోడ్,మెట్రో రైల్ కాంగ్రెస్ హయంలోనే ఏర్పడ్డాయని,కెసిఆర్ పాలిస్తున్నతెలంగాణను ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని,కెసిఆర్ ప్రభుత్వం లో వున్న ఎమ్మెల్యే లు,మంత్రులంతా అవినీతి పరులే అని,దళిత బందులో మీ బోధన్ ఎమ్మెల్యే 3లక్షల రూపాయలకమిషన్ తీసుకుంటున్నాడు.పది సంవత్సరాలు దొరల సర్కార్ నడిచింది, రబోయేది ప్రజల సర్కార్ అని అన్నారు. బిజెపి తో పోరాదుతున్న నాపై 24 కేసులు పెట్టారనీ, తన లోక్ సభ సభ్యత్వాన్ని రద్దు చేశారని,ప్రభుత్వం ఇచ్చిన ఇంటినుండి తనను పంపించేసరని,హిందూస్తాన్ లో తనకు కోట్ల ఇళ్ళు వున్నాయి అని, నాకు ఇంటి అవసరం లేదు తెలంగాణ ప్రజల్లో గుండెల్లో నేనున్న నకదే ఇళ్ళు అన్నారు.కెసిఆర్ పై సీబీఐ తో ఎందుకు దర్యాప్తు చేయించటం లేదని,కెసిఆర్ ప్రభుత్వాన్ని బిజెపి నీ తరిమికొట్టాలి అని,బిజెపి గాలిని కాంగ్రెస్ పార్టీ తీసేసిందని ఇప్పుడు ఆ గాలి కేసీఆర్ ప్రభుత్వం నింపుతుందని ఎద్దేవా చేశారు.ప్రజలతో తనకున్న సంబంధం కుటుంబ సంబంధం అని అన్నారు. బిజెపి బిఆర్ఎస్ ఒకటేనని, రాష్ట్రంలో బిఆర్ఎస్ కు బిజెపి మద్దతు కేంద్రంలో బిజెపికి టిఆర్ఎస్ మద్దతు ఉంటుందని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ,నోట్ల రద్దు,రైతు ల బిల్లులకు బిఆర్ఎస్ పార్లమెంట్ సభ్యులు మద్దతు తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో బోధన నియోజకవర్గం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

### ముగిసిన జిల్లా కబడ్డీ అసోసియేషన్ సీనియర్ బాలికల ఎంపికలు



ఇందూర్,నవంబర్25(సూర్య న్యూస్)నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సీనియర్స్ బాలికల ఎన్నికల ప్రక్రియ పూర్తయింది. రాష్ట్రస్థాయి పోటీల కోసం జిల్లా కబడ్డీ సంఘం ఆధ్వర్యంలో స్థానిక %ఖూూా% మైదానంలో బాలికల ఎంపికలు నిర్వహించామని బిజిల్లా ప్రధాన కార్యదర్శి అంధ్యల లింగయ్యలి తెలిపారు.జిల్లాలోని మారుమూల ప్రాంతాల నుంచి సుమారు 200 మందికి పైగా క్రీడాకారులు ఈ ఎంపికలో పాల్గొనడం గమనార్హం.అయితే వీరికి ఇండెక్స్ ఆధారంగా ప్రమాణాలు నమోదు చేసుకొని అర్హులులైన వారిని ఎంపిక చేయడం జరిగింది. వీరికి బసాపూర్ లో శిక్షణ శిబిరం నిర్వహించి అద్భుత ప్రతిభ కనబరిచిన క్రీడాకారిణి లను ఎంపిక చేసి తుది జాబితా వెల్లడిస్తామని తెలిపారు. బిఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ 4 నుండి 7 వరకు నిజామాబాద్ జిల్లా బుసాపూర్ లోజరగబోయే 70వ రాష్ట్రస్థాయిలి అంతర్ జిల్లాల కబడ్డీ సీనియర్స్ బాలికల ఛాంపియన్షిప్ పోటీలకు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారు.ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ సంఘం ప్రతినిధులు సాయగౌడ్, సుబ్బారావు, సురేందర్, గంగాధర్, రాజకుమార్, జిల్లా కబడ్డీ కోచ్ మీసాల ప్రశాంత్,అనురాధ, సువర్ణ, వ్యాయామ ఉపాధ్యాయులు సుమన్, వినోద్, సాయిలు, సందీప్, సీనియర్ క్రీడాకారులు తదితులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బీజేపీ గాలి వీస్తుంది

దళితున్ని చేస్తామని టీఆర్ఎస్ మాట ఇచ్చింది కానీ చేయలేదు. కానీ ఓట్లు వేసుకొని సీఎం సీటు గుంజుకొని దళితజాతిని అవమానపరిచారు. అందుకు భిన్నంగా సామాజిక న్యాయం, సామాజిక సాధికారత కొరకు భారతీయ జనతా పార్టీ కృషి చేస్తుంది.

తెలంగాణకు జరిగిన అన్యాయం అరికట్టడానికి కమిటీ వేస్తున్నాం. ఈ కమిటీ అన్యాయానికి అరికట్ట వేస్తుంది సాధికారతకు కొత్త మార్గాన్ని అన్వేషిస్తుంది . మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రధాన న్యాయ ప్రక్రియ ప్రస్తుతం సుప్రీంకోర్టులో కొనసాగుతుంది.

**రైతులను మోసం చేసింది బీఆర్ఎస్సే**
**బీఆర్ఎస్ కు ప్రాజెక్టులే ఏటిఎమ్ లు**

తెలంగాణ రైతులు కష్టార్జితానికి పెట్టింది పేరని అటువంటి రైతులను కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. నీటిపారుదల ప్రాజెక్టులు ప్రకటించి ప్రాజెక్టులనే మార్చేసింది. బిప్రజలకు డబ్బులు అవసరమైతే ఏటిఎమ్ ల దగ్గరికి వెళ్తారు కానీ బి ఆర్ ఎస్ వారు కొత్త ప్రాజెక్టులు నిర్మిస్తారుబి . తెలంగాణ ప్రాజెక్టులు డబ్బులు వారి సొంత ఇంటికి మల్లుతున్నాయన్నారు. రైతుల సంక్షేమానికి బిజెపి ఎప్పుడు ప్రాధాన్యత నిస్తుందని అన్నారు . ప్రధానమంత్రి కిసాన్ సన్మాన్ నిధి పేరున దేశంలోని కోట్లాది రైతులకు రెండు లక్షల 75 వేల కోట్లకు పైగా నేరుగా రైతులకు ఖాతాలోకి డబ్బులు పంపిణీ చేస్తుందని, తెలంగాణ రాష్ట్రంలోని దాదాపు 40 లక్షల మంది రైతులకు దీని ద్వారా ప్రయోజనం పొందుతున్నారని, దీని ద్వారా కామారెడ్డి రైతులు కూడా లక్షా యాభైవేల మంది 400 కోట్ల రూపాయలతో ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు.

**గోవర్ధన్ యోజనా పథకం**

పశువుల రైతులకు మేలు చేసేందుకు గోవర్ధన్ యోజన పేరు మీద కొత్త పథకం మొదలుపెట్టనుందనీ 15 వేల కోట్లతో కేంద్ర ప్రభుత్వం పశువులకు వ్యాక్సినేషన్ ఇవ్వడం దీని లక్ష్యమన్నారు. బిజెపి ప్రభుత్వము తెలంగాణ రైతుల నుండి ఖరీఫ్ సీజన్లో అదనంగా 20 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ కూడా కొనుగోలు చేయాలని నిర్ణయించిందని ఇది తెలంగాణ రైతులకు ఎంతో మేలు చేస్తుందని తెలంగాణలో చెరుకు రైతులకు కూడా ఉపయోగపడే చర్యలు చేపట్టనుందని అన్నారు.

**యువత వ్యతిరేక ప్రభుత్వం**

తెలంగాణ యువ రాష్ట్రంలో నిరుద్యోగ యువత అనేక లోటుపాట్లకు లోనవుతున్నారని, ఇది యువతకు వ్యతిరేక ప్రభుత్వమని చాలా బాధ కలుగుతుందని అన్నారు. ఏళ్ల తరబడి టిఎస్పిఎస్సి పరీక్షల కోసం ప్రిపేర్ అవుతున్న యువత పేపర్ లీకేజీల వలన రోడ్డు పైకి వచ్చిందన్నారు. యువతను విస్మరించి యువత భవిష్యత్తుతో ఆడుకుంటుందని అన్నారు. ఈ పార్టీలు దేశంలోని యువత రేపటి తరం నుంచి కాకుండా వారి బిడ్డల భవిష్యత్తు కోసం, వారి కుటుంబాల అవసరం కోసం మాత్రమే ఆందోళన చెందుతున్నారని కానీ మన యువతకోసం మన బిడ్డలకోసం కాదన్నారు. వారికి వారి ప్రయోజనాలు తప్ప మనవి కనపడవన్నారు.

**కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను తరిమికొట్టాలి**

ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ సీఎం, కాంగ్రెస్ అధ్యక్షుడుని కామారెడ్డి ప్రజలు తరిమికొట్టాలని అన్నారు. ఈ వ్యక్తులిద్దరూ కామారెడ్డి నుంచే పోటీ చేస్తున్నారని వారు నిరాశ, నిస్పృహలతో కూడి ఉన్నారని వారిని ఇక్కడి నుంచి తరిమికొట్టాలని , ఈ కాంగ్రెస్, బిఆర్ఎస్ ల బంధుప్రీతి, అవినీతిలను తరిమికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓ బీసీ జన మోర్చా అధ్యక్షుడు లక్ష్మణ్, జిల్లా అధ్యక్షురాలు అరుణ తార, కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి, ఎల్లారెడ్డి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సుభాష్ రెడ్డి, బాన్సువాడ అభ్యర్థి యెండల లక్ష్మీనారాయణ, సంగప్ప, రవి గౌడ్, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఇచ్చినా మాట మీద నిలబడుతుంది



బీజేపీ ఓటయండి అని ప్రజలను అభ్యర్థించరు రామ మందిర నిర్మాణం, త్రిబుల్ తలాక్, జన్ ధన్ ఖాతా, ఆయుష్మాన్ భారత్ ఇలా ప్రవేశ పెట్టి పేదలను ఆదుకున్నది బీజేపీ అన్నారు ఒక్క సారి ఇందూరు నగరం లో బీజేపీ కి కూడా భారీ మెజార్టీ తో నన్ను గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమం లో స్థానిక కార్పొరేటర్ పంచారెడ్డి లావణ్య %వీణూా% జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్,కన్వీనర్ పంచారెడ్డి లింగం ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి, కుమార్, శివ ప్రసాద్, శేఖర్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు

# ప్రశాంత్ రెడ్డిని ఇంటికి పంపాలి.

## విజయశాంతి

బాల్కొండ, నవంబర్ 25(సూర్య న్యూస్)తెలంగాణ కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ విజయశాంతి బాల్కొండ మండల కేంద్రంలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు.అవినీతి మంత్రిని ఇంటికి పంపి సునీల్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.పదేళ్లుగా కేసీఆర్ పాలనలో ప్రజలు అరిగోసలు పడ్డారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో ఐదు పథకాలను అమలు చేస్తుందని డిసెంబర్ 3న తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బంపర్ మెజారిటీతో గెలుస్తుందని తరువాత 100 రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని తెలిపారు.రైతులకు రెండు లక్షల రుణమాఫీ మూడు లక్షల వరకు వడ్డీ లేని రుణం ఇస్తామని, రైతు భరోసా ద్వారా ప్రతి సంవత్సరం ప్రతి రైతుకు ఎకరానికి 15000 పెట్టుబడి సాయం, రైతు కూలీలకు 12000 సాయం ప్రతి సంవత్సరం అందిస్తామని తెలిపారు.పసుపు పంటకు 12,000 మద్దతు ధర వరి పంటకు క్వింటాలుకు 500 బోనస్, ప్రతి పంటకు మద్దతు ధరలు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆడపిల్లలకు 500 కే గ్యాస్ సిలిండర్ అందిస్తామని మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళా ఖాతాలో ప్రతినెల 2500 రూపాయలు జమ చేస్తామని తెలిపారు.చేయూత పథకం ద్వారా వృద్ధాప్య పింఛను 4000 వికలాంగ పింఛను 6000 అందిస్తామని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి సంవత్సరంలో రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని 2024లో జాబ్ క్యాలెండర్ను ఇప్పటికే మేనిఫెస్టోలో ప్రకటించినట్లు ఆయన తెలిపారు.

బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ప్రోత్సాహాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.విద్యా భరోసా పథకం ద్వారా చదువుకోవడానికి 5 లక్షల సాయం మరియు ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.పదేళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేసిందని కోట్ల రూపాయల దోపిడీ చేసి తెలంగాణ ప్రజలను నిలువునా ఉంచారని తెలంగాణ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ ప్రజలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇచ్చి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు.ప్రశాంత్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని తప్పుడు ప్రచారాన్ని ప్రజలు ఆయన తెలిపారు కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



కామారెడ్డి, నవంబర్ 25, సూర్య : కామారెడ్డి ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 74వ రాజ్యాంగ దినోత్సవం ఘనంగా జరిగింది.

కళాశాల వైస్ ప్రిన్సిపల్, అధ్యాపకులు డా. బి ఆర్. అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా డాక్టర్ కె. కిష్టయ్య మాట్లాడుతూ లిభారత రాజ్యాంగాన్ని ఆమోదించి 74 సంవత్సరాలు పూర్తి అవుతున్నందున రాజ్యాంగ గొప్పతనాన్ని, ఔన్నత్యాన్ని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగించాలనిలి పిలుపునిచ్చారు.

కళాశాల అకడమిక్ కోఆర్డినేటర్ గారు డాక్టర్ వి. శంకర్ మాట్లాడుతూ లిభారత రాజ్యాంగం భారత ప్రజలకు, ప్రభుత్వానికి దిక్సూచి లాంటిదనిలి కొనియాడారు. అలాగే లిప్రభుత్వ పాలనాశాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ రాములు మాట్లాడుతూ రాజ్యాంగ రచనకు కృషి చేసిన మహనీయుల సేవలను కొనియాడారు. రాజనీతి శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి. చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ లిడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను రాజ్యాంగ స్ఫూర్తిని మర్చిపోరాదన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సుచరణ్, లక్ష్మణ్ ,గౌతమి, అనిల్, సాయిరాం, శ్రీవేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశానికే ఆదర్శం తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలు.... ఎమ్మెల్యే షకీల్ ,



ఎడపల్లి, నవంబర్ 25(సూర్య న్యూస్)పేదలకోసం, రైతుల కోసం, వికలాంగులకోసం, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని బోధన్ఎమ్మెల్యే షకీల్ పేర్కొన్నారు.అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఎడపల్లిమండలంలో ఆయన పాల్గొని ప్రచారం నిర్వహించారు.ఎడపల్లి మండల కేంద్రంతో పాటు మంగళ్ పహాడ్, కుర్నాపల్లి, తా ణా కలాన్, బాపు నగర్ గ్రామాలలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ముఖ్యమంత్రి కేసీఆర్ దేశానికే ఆదర్శంగా నిలిచారని అన్నారు. పంటలకోసం రైతులకు 24 గంటల కరెంటు ఇవ్వడమేకాకుండా, లిఫ్ట్ ద్వారా సాగు నీటిని అందించడంతో రైతులు రెండు పంటలను పంచుకొంటున్నారని అన్నారు. ఈఘనత కెసిఆర్ కె దక్కిందని అన్నారు. బిఆరెస్ మేనిఫెస్టోలో ఉన్న పథకాలను గ్రామాలలోని ప్రజలకు ఓటర్లకు వివరించారు. బోధన్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ పార్టీ ను భారీమెజారిటీతో గెలిపిస్తేనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మన్ రజిత యాదవ్ , ఎంపీపీ శ్రీనివాస్, మండల అధ్యక్షులు శ్రీరాం ,ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, పార్టీ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# గణేష్ బిగాల గెలిస్తే మీకు ఎపుడు అందుబాటులో ఉంటాడు.









.ఆర్.ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు KTR ,బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్ బిగాల ఖిల్లా రోడ్ లో రోడ్ షో నిర్వహించారు.

లిఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు %ఖు=% మాట్లాడుతూ...లి

నిజామాబాద్ లో ఐటి హాబ్ ఎవరు కట్టారు?

సమీకృత కలెక్టర్ కార్యాలయం ఎవరు కట్టారు?

మన యువతకు స్కిల్స్ నేర్పించేందుకు న్యాక్ భవనం ఎవరు కట్టారు?

మన గణేష్ బిగాల గారు గౌ.ముఖ్యమంత్రి కేసీఆర్ తో నిధులు మంజూరు చేసుకుని నిజామాబాద్ నగరాన్ని అభివృద్ధి చేశారు.

కరోన వచ్చినపుడు మీకు అండగా ఉండి మీకు అన్నం పెట్టింది గణేష్ బిగాల..

మీకు కళ్యాణ లక్ష్మీ చెక్కు షాది ముభారక్ చెక్కు మీకు కొత్త బట్టలు పెట్టింది గణేష్ బిగాల..

గణేష్ బిగాల గారికి నిజామాబాద్ లో ప్రతి గల్లీ,ప్రతి వీధి తెలుసు.

షబ్బీర్ అలీ గెలిస్తే మీకు పని పడితే ఎక్కడికి పోతారు.

ఒక్కసారి మీరు ఆలోచించండి!

స్వాతంత్రం వచ్చినప్పటి నుండి 2014 వరకు నిజామాబాద్ నగరం ఎలా ఉంది మీ అందరికి తెలుసు!

స్వాతంత్రం వచ్చిన నాటి నుండి జరగని అభివృద్ధి ని 9 సంవత్సరాల లో గణేష్ బిగాల గారు చేసిన అభివృద్ధి మీ ముందే ఉంది.

తెలంగాణ లో ఎక్కడ లేని విధంగా అద్భుతంగా ట్యాంక్ బండ్ గణేష్ బిగాల గారు నిర్మించారు.

కరోన సమయం లో మీకు రెండు సార్లు సొంత ఖర్చు లతో క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న సిబ్బందికి, కరోన రోగులకు ప్రతి రోజు వేయిల మందికి అన్నం పెట్టాడు.

మరి ఇక్కడ పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి నిజామాబాద్ గల్లిలా ఎపుడైనా కనిపించాడా?

కామారెడ్డి మరియు ఎల్లారెడ్డి లో 9 సార్లు పోటీ చేసిస్తే 7 సార్లు ఓడిపోయాడు.

కామారెడ్డి లో చెల్లని రూపాయి ఇక్కడ చెల్లుతుందా?

కేసీఆర్ గారి పాలనలో తెలంగాణ రాష్ట్రంలో హిందువులు,ముస్లింలు, క్రిస్టియన్ లు,జైన్లు అందరు అందరూ సంతోషంగా ఉన్నారు.

కేసీఆర్ గారు 9 ఏండ్లలో మైనారిటీ ల సంక్షేమానికి 12780 కోట్లు ఖర్చు చేస్తే 2004 నుండి 2014 వరకు కాంగ్రేస్ పార్టీ 930 కోట్లు ఖర్చు చేశారు.

రాహుల్ గాంధీ వచ్చి మైనారిటీ లు పేద వాళ్ళు అంటాడు మరి 55 సంవత్సరాలు అధికారం లో ఉన్నపుడు ఎం చేశారు?

11 సార్లు కాంగ్రెస్ కి అధికారం ఇస్తే 11 సార్లు మైనారిటీ లకు దొక చేశారు.

కాంగ్రెస్ నాయకులు బి.ఆర్.ఎస్ పార్టీ బిజెపి రెండు ఒకటే అంటారు.కానీ ఇప్పటి వరకు కేసీఆర్ గారు బిజెపి తో పొత్తు పెట్టుకోలేదు.

బి.ఆర్.ఎస్ పార్టీని ,కేసీఆర్ గారిని గొంతు నొక్కలని మోడీ-షా చూస్తున్నారు.

మేము వీళ్లకు బయపడం తల నరుకుంటాం కానీ ఢిల్లీ వాళ్లకు మెడ వంచం.

బిజెపి పార్టీ తోని మోడీ ని ఢీకొట్టే దమ్ము కేవలం బి.ఆర్.ఎస్ పార్టీ కే ఉంది.

కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేస్తే అది బిజెపి లాభం జరుగుతుంది.

9 సంవత్సరాల లో గణేష్ బిగాల గారు చేసిన అభివృద్ధి మీ కళ్ళ ముందే ఉంది.అభివృద్ధి ని చూసి మీరు గణేష్ బిగాల గారిని గెలిపిస్తే నిజామాబాద్ నగరాన్ని మరింత ముందుకు తీసుకవెళ్తారు.

మేము గెలిచిన వెంటనే 400 రూ.లకే సిలిండర్ ఇస్తాము.18 సంవత్సరాలు నిండిన మహిళలకు సౌభాగ్య లక్ష్మీ ద్వారా 3000 రూ.ల.భృతి ఇస్తాము.

రేషన్ కార్డు ఉన్న కుటుంబానికి సన్న బియ్యం ఇస్తాము. ప్రతి కుటుంబానికి 5 లక్షల రూ.ల.కేసీఆర్ భీమా పథకాన్ని అమలు చేస్తాము.

మన సార్ కేసీఆర్ మన గుర్తు కారు గుర్తు.మరోసారి మీ రు కారు గుర్తుకి ఓటు వేసి బి.ఆర్.ఎస్ పార్టీని గెలిపించాలని కోరుతున్నాను.

ఈ కార్యక్రమంలో ఎంపీ %ఖ=% సురేష్ రెడ్డి నగర మేయర్ శ్రీమతి దండు నీతు కిరణ్ ,రెడ్కో మాజీ చైర్మన్ %ూా% అలీం,మీర్ మాజాజ్ అలీ,నవీద్ ఇక్బల్,అబ్దుల్ కుద్దుస్,కరీముద్దీన్ కమల్,బాబ్యూ ఖాన్,బబ్బు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించిన వ్యయ పరిశీలకులు

నిజామాబాద్, నవంబర్ 25(సూర్య న్యూస్) : ఆర్మూర్ శాసనసభ నియోజకవర్గం పరిధిలోని ఆర్మూర్, పిప్రి తదితర ప్రాంతాల్లోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను బాల్కొండ, ఆర్మూర్ నియోజకవర్గాల వ్యయ పరిశీలకులు శక్తి శనివారం సందర్శించారు. ఆయా పోలింగ్ స్టేషన్ల పరిధిలో ప్రస్తుతం నెలకొని ఉన్న పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి స్థానికులను, అధికారులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం సాధారణ పరిస్థితి నెలకొని ఉందని అధికారులు తెలిపారు. అయినప్పటికీ, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షించాలని అబ్జర్వర్ శక్తి అధికారులకు సూచించారు. శాంతియుత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు



వినియోగించుకునేలా చూడాలని, ఎన్నికల ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అబ్జర్వర్ వెంట జిల్లా ఎన్నికల వ్యయ కమిటీ నోడల్ అధికారి పాపయ్య తదితరులు ఉన్నారు.

## భరాసా కు ఓటేస్తే మరో ఐదేళ్లు కష్టాలు..

## ...కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు రవీందర్ రెడ్డి



బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 25 (సూర్య మేజర్ న్యూస్). భారస పార్టీకి పదేళ్లు అధికారం ఇస్తే, ఏం చేశారని, ఈసారి కూడా ఓటేస్తే మరో ఐదేళ్లు కష్టాలు తప్పవని, ప్రజలారా ఆలోచించండి, కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు రవీందర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం నియోజకవర్గంలోని తిమ్మాపూర్, మైలారం, మైలారం తండా, బస్వాపూర్, బైరాపూర్ తదితర గ్రామాల్లో మాట్లాడారు. పదేళ్లు అధికారం ఇస్తే నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చారా, పావలా వడ్డీ ఇచ్చారా, బీసీ, మైనార్టీ బంద్ ఇచ్చారా అంటూ ప్రశ్నించారు. ప్రజలందరూ మేల్కోవాలని, మార్పు తీసుకువచ్చి కాంగ్రెస్కు అధికారం కట్టబెడితే, కష్టాలు తీరుతాయి అన్నారు.

పోచారం ను రెండుసార్లు గెలిపిస్తే, వారి కుటుంబం ఎదగడానికి పదవిని ఉపయోగించుకున్నారని విమర్శించారు. సోనియాగాంధీ ఇచ్చిన తెలంగాణను ముఖ్యమంత్రి కేసీఆర్ తన కుటుంబాన్ని బంగారు కుటుంబంగా మార్చుకొని, రాష్ట్రాన్నిఅప్పుల కుప్పగా మార్చారని ఎద్దేవా చేశారు. బాన్సువాడ నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకుల అవినీతి అరాచకాలు ఎక్కువయ్యాయని వారి ఆగడాలకు అడ్డుకట్ట వేయడానికి ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై కాంగ్రెస్ పార్టీని గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, ఉచిత విద్యుత్,రైతుబంధు సాయం 15000, కౌలు రైతులకు 12000, వరి ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పిస్తూ క్వింటాలకు 500 బోనస్ చెల్లిస్తుందన్నారు. ప్రతి మహిళకు 2500, గ్యాస్ సిలిండర్ 500, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, గృహ విద్యుత్ పథకం కింద 200 యూనిట్లు, ఇల్లు నిర్మించుకునే వారికి ఐదు లక్షలు, ఎస్సీ ,ఎస్టీలకు ఆరు లక్షలు, ఆడబిడ్డ వివాహానికి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం అందిస్తూ నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. రైతులు వంట మార్పిడి విధానాన్ని అవలంబిస్తే పంటలు ఎలా దిగుబడి వస్తాయో అలాగే ఎన్నికల్లో కూడా రాజకీయ నాయకుల మార్పిడి జరిగితే పాలన సాగించిన నాయకులకు బుద్ధి చెప్పినట్లు అవుతుందని కావున బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా తనను ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజలకు సేవకుడిగా ఉంటూ అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన అన్నారు. నియోజకవర్గంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎనలేని అభివృద్ధి చేసినట్లయితే ప్రచారం నిర్వహించకుండా ప్రజల మద్దతుతో గెలవచ్చుని కానీ పోచారం కుటుంబ సభ్యులు ఈసారి పోచారం చివరి ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించాలని ప్రచారం చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ఇచ్చిన తెలంగాణను ప్రజలు రుణం తీర్చుకొని అవకాశం వచ్చిందని కాంగ్రెస్ పార్టీ గుర్తు అయిన చేతు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమాల్లో నేతలు ప్రతాప్ సింగ్ రాథోడ్, మైలారం భాస్కర్ రెడ్డి, సవాయ్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

# మాలల మద్దతు కాంగ్రెస్ కే మాల సంఘాల జేఏసీ అధ్యక్షులు అంగరి ప్రదీప్..



కంటేశ్వర్ నవంబర్ 25 ( సూర్య న్యూస్ )నిజామాబాద్ జిల్లాలోని మాలలంతా మద్దతు తెలిపి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మాల సంఘాల నిజామాబాద్ జేఏసీ అధ్యక్షులు ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అంగరి ప్రదీప్ పిలుపునిచ్చారు.నిజామాబాద్ నగరంలోని ప్రెస్ క్లబ్ లో శనివారం జేఏసీ వర్కింగ్ చైర్మెన్ లు గోపు ప్రభాకర్, నాంది వినయ్,బత్తుల కిష్టయ్య,అబ్బి ప్రగతి కుమార్,కిరణ్ అనుపాల్,హాకీ శ్రీనివాస్,రొద్ద రాజేష్ లు పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ...గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ కు చట్టబద్ధత చేసి నిధులను పక్కదారి పట్టకుండా,దళితుల అభివృద్ధి కోసం కృషి చేయడంతో పనిచేస్తానని అంతేకాక ఆహార భద్రత చట్టం,ఉపాధి హామీ పథకం,ఆరోగ్యశ్రీ,సమాచార హక్కు చట్టం,భూ పంపిణీ కార్యక్రమం.రాజీవ్ గృహకల్ప,%జీవీబీఖ=వీ%,పథకాల ద్వారా ఇండ్లునిర్మించి ఇవ్వడం, దళితులను పారిశ్రామికవేత్తలుగా చేసేందుకు పూచి కత్తు లేని రుణాల పంపిణీ,సబ్సిడీలను వెంటనే ఇవ్వడం,ఎస్సీ కార్పొరేషన్ రుణాలు ప్రతి సంవత్సరం ప్రకటించడం, లాంటి మరెన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం ద్వారా దళితుల అభివృద్ధికి తోడ్పడు అందించిందని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం మాలల కోసం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, మాలల వ్యతిరేక ప్రభుత్వంగా నిలిచిందని అన్నారు.దళిత ముఖ్యమంత్రి మొదలు మూడెకరాల భూమి,దళిత బంధు,మాల సంక్షేమ భవన్,ట్యాంకుబండ్ పై భాగ్యరెడ్డి వర్మ కాంస్య విగ్రహం,ప్రతి మండల కేంద్రంలో అంబేద్కర్ వికాస కేంద్రాలు,50 వేల కోట్ల రూపాయలతో దళితుల సమగ్ర అభివృద్ధి అని,షెడ్యూల్ కులాల ఆర్థిక సహకార సంస్థ ఏర్పాటు చేస్తామని,దళిత పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహ%శీ% అందిస్తామని కోటి రూపాయల ఆర్థిక సహకారం అందేలా దళిత పారిశ్రామిక విధానం తెలంగాణ లో అమలు చేస్తామని మర్చిపోయారన్నారు.కులాంతర వివాహం చేసుకున్న దళిత దంపతులకు లక్ష రూపాయల తో పాటు ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని,విదేశాల్లో చదివే దళిత విద్యార్థులకు ఆదాయం తో సంబంధం లేకుండా అంబేద్కర్ విదేశీ విద్య నిధి ద్వారా 25 లక్షల రూపాయల ఆర్థిక సహకారాన్ని ఇస్తామని,దళితులపై దాడులు అరికట్టేందుకు జిల్లాకో ఫాస్ట్రాక్ కోర్ట్ ఏర్పాటు చేస్తామని,ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీ ఆక్ట్ ని అమలు పరుస్తామని,ఎన్నో హామీలిచ్చి వాటిని అమలు చేయలేని దుర్మార్గ ప్రభుత్వం బిఆర్ఎస్ అని అన్నారు.దళితుల ఓటుబ్యాంకు కొరకు నూతన పథకాలను ప్రచార ఆర్భాటాలుగా ప్రవేశపెట్టడం ఎలక్షన్ తర్వాత వీటిని అటకెక్కించి కొత్త స్కీం లను తెరపైకి తేస్తూ,దళిత జాతిని పదేపదే మోసం చేస్తూ ఎంతోమంది దళితుల జీవితాలలో వెలుగులు నింపిన ఎస్సీ.కార్పొరేషన్లను నిర్వీర్యం చేసి 2018 నుంచి ఇప్పటివరకు ఒక్కరికి కూడా లోన్ ఇవ్వకపోవడం,దళిత బంధు పథకం సింగరేణి ఉద్యోగులు ఇతర లోన్లు తీసుకున్న వారికీ సైతం వాటితో సంబంధం లేకుండా,రైతుబంధు మాదిరిగా ఇస్తామన్న ముఖ్యమంత్రి మాట మార్చి అనేక నిబంధనలను చేర్చడం ద్వారా,దళితులను మరోసారి మోసం చేయడం జరిగింది అని అన్నారు.అందుకే ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేసే కాంగ్రెస్ పార్టీని మాల సంఘాల జేఏసీ బలపరుస్తుందని,మాలలంతా కాంగ్రెస్ పార్టీ గెలుపు కు కృషి చేయాలని,ఉమ్మడి జిల్లాలో ఉన్న 9 అసెంబ్లీ నియోజకవర్గాలలో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా మాలలు నిలబడాలని అంగరి ప్రదీప్ పిలుపునిచ్చారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తాము అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎస్సి వర్గీకరణ చేస్తామని,మాదిగ సామాజిక వర్గాన్ని గత దశాబ్ద కాలంగా మభ్యపెట్టి తీరా ఎన్నికల్లో మళ్ళీ లబ్ది పొందేందుకు మాదిగల ఓట్లను గంపగుత్తగా వేసుకునేందుకు మళ్ళీ ఎస్సి వర్గీకరణ పై కమిటీ వేస్తామని, మాదిగలను మోసం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం మరోసారి కుట్ర పన్నుతోందని,దీనిని మాదిగ సామాజిక వర్గం ఈ ఎన్నికల్లో బీజేపీ ని నమ్మవద్దని కోరారు.మాల-మాల అనుబంధ కులాల అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని,మాలల మనోభావాలను కించపరిచే విధంగా ప్రవర్తిస్తున్న మనువాద బీజేపీ పార్టీకి ఈ ఎన్నికల్లో మాల సామాజిక వర్గం ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలని,ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వినోద్,రాజు,ప్రమోద్,రఘు, వెంకట్,ప్రభాకర్ లు పాల్గొన్నారు.

## కారుగుర్తుకు ఓటేయండి

## .......డిసిసిబి చైర్మన్ సతీమణి సోనీరెడ్డి

బాన్సువాడ టౌన్, నవంబర్ 25 (సూర్య మేజర్ న్యూస్) నియోజకవర్గంలోని నసురుల్లాబాద్ మండలం, బొమ్మంన్ దేవ్ పల్లి గ్రామంలో, ఉమ్మడి జిల్లాల డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి సతీమణి సోనిరెడ్డి శనివారం బరాస అభ్యర్థి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పోచారం తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శ్రీనివాసరెడ్డిని గెలిపించడానికి ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో, బాన్సువాడ నియోజకవర్గంలోని బొమ్మందేవ్ పల్లి గ్రామంలో, అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించిన నాయకుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి అని, అలాంటి నాయకున్ని మర్చిపోకూడదన్నారు మద్దతు తెలిపి, కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని, ఆమె ప్రజలకు సూచించారు. ఈ ప్రచారంలో మండల పార్టీ అధ్యక్షులు పెరిక శ్రీనివాస్, జిల్లా కో ఆప్షన్ మెంబర్ మజీద్, జెడ్పిటిసి జున్నుబాయ్ ప్రతాప్ సింగ్, ఎంపిటిసి మామిళ్ల నారాయణరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల కార్యదర్శి పవన్ గౌడ్, గ్రామ మహిళలు, పార్టీ అధ్యక్ష ఉపాధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు





## ఆర్థిక సాయం చేసిన కాంగ్రెస్ నాయకులు..

రాజంపేట నవంబర్25 సూర్య న్యూస్రాజంపేట మండల కేంద్రానికి చెందిన చాకలి బజారు సాయిలు చనిపోయిన విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు వారి అంత్యక్రియాలకు ఆర్థిక సాయాన్ని 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో మండలం అధ్యక్షులు యాదవ్ రెడ్డి.సీనియర్ నాయకులు విరన్న. కిసాన్ సెల్ అధ్యక్షులు జుకంటి సుధాకర్ రెడ్డి టౌన్ అధ్యక్షులు గంగాధర్ గౌడ్ .అక్బర్ కార్యకర్తలుపాల్గొన్నారు

# బీజేపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయం.....

### - బాన్సువాడ నియోజకవర్గ బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి

### ఎండల లక్ష్మి నారాయణ....



రుద్రూర్ సూర్య న్యూస్ నవంబర్ 25 : రానున్న అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని బాన్సువాడ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎండల లక్ష్మీనారాయణ ధీమా వ్యక్తం చేశారు. రుద్రూర్ మండల కేంద్రంలోని అంబం(ఆర్) గ్రామంలో శుక్రవారం రాత్రి బాన్సువాడ నియోజకవర్గ బిజేపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎండల లక్ష్మి నారాయణ సమక్షంలో అంబం, కొందాపూర్ గ్రామాలకు చెందిన పలువురు ఇతర పార్టీల నుండి బీజేపి పార్టీలోకి చేరారు. పార్టీలో చేరిన వారిలో సాయిలు, పవన్, నీరడి జగన్, పట్టేపు ప్రవీణ్, రేపల్లి శ్రీనివాస్, ఎరుకలి రమేష్, బట్టు వీరయ్య, చాకలి సాయిలు, గొల్ల రాజులతో పాటు సుమారు 50 మంది బీజేపి పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎండల లక్ష్మి నారాయణ కాషాయ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో బీజేపి మండల అధ్యక్షులు హరి కృష్ణ, సుధాకర్ గౌడ్, గణేష్, ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడలో భాజపా గెలుపు ఖాయం

### .. కోనాల గంగారెడ్డి



బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 25 ( సూర్య మేజర్ న్యూస్): బాన్సువాడ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి ఎండల లక్ష్మీనారాయణ గెలుపు ఖాయమని బాన్సువాడ పట్టణ బిజెపి కార్యదర్శి కోనాల గంగారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోధీ నాయకత్వంలో పార్టీ నేతలు, కార్యకర్తలు ఆయా నియోజకవర్గాల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి కృషి చేస్తున్నామన్నారు . బాన్సువాడ నియోజకవర్గం లో ఎండల లక్ష్మీనారాయణకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. నియోజవర్గంలో పల్లె, పల్లెలో బిజెపి ప్రతిష్టంగా ఉందని ఆయన వివరించారు. ప్రధానంగా మహిళలు, యువకులు పార్టీ అభ్యర్థి విజయం కోసం విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. బిజెపి క్రమశిక్షణ కలిగిన పార్టీ అని, బిజెపిలో పనిచేసే వ్యక్తులు ఎలాంటి ప్రలోభాలకు గురికారన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు డబ్బు, మద్యంతో ఎన్నికల్లో గెలవాలని ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ ప్రజలందరూ బిజెపి వైపు ఉన్నారన్నారు. ఓటర్లలో చైతన్యం వచ్చిందని, డబ్బు, మధ్యానికి ఆశపడి ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులకు ఓట్లు వేయరన్నారు. బాన్సువాడ నుంచి పోటీ చేస్తున్న ఎండల లక్ష్మీనారాయణకు నిజాయితీగల నేతగా పేరు ఉందన్నారు. నిజామాబాద్ లో అప్పటి పిసిసి చీఫ్ డి.శ్రీనివాస్ను ఓడించిన చరిత్ర ఉందన్నారు. నిజామాబాద్ నుంచి రెండుసార్లు గెలిచిన ఆయన పేదల మనిషిగా పేరు గాంచారన్నారు. పార్టీలో క్రమశిక్షణ కలిగిన నేతగా, పదవుల్లో ఉన్నప్పుడు నిజాయితీగల నాయకుడిగా పేరు తెచ్చుకున్న ఆయనకు బాన్సువాడ ప్రజలు ఓట్లతో ఆశీర్వదిస్తారని విశ్వసిస్తున్నామన్నారు. నియోజకవర్గం కార్యకర్తలందరూ ఎన్నికల ప్రచారాలలో పాల్గొంటూ కేంద్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్రానికి వస్తున్న నిధుల గురించి వివరిస్తున్నామన్నారు. కేంద్రం అందించే సొమ్ముతో తెలంగాణలో అభివృద్ధి పనులు

జరుగుతున్నాయని, సొమ్మొకడిది,సోకొకడిద అన్నట్లుగా అంతా మేమే చేసుకున్నట్లు బరాస నేతలు చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఏదేమైనప్పటికీ బాన్సువాడలో బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమన్నారు.

## మదన్ మోహన్ రావు

## ఆధ్వర్యంలో సర్పంచ్ కాంగ్రెస్ లో చేరిక



రాజంపేట నవంబర్ 25 న్యూస్ రాజంపేట మండలంలోని ఆరగొండ గ్రామ సర్పంచ్ లక్ష్మి శ్రీనివాస్ ఆరగొండ వార్డ్ మెంబెర్స్ అనిత, సుమలత. అన్నారం వార్డ్ మెంబెర్స్ లాడికి, బుజ్జి ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్ మోహన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లారెడ్డి అభివృద్ధి కేవలం మదన్మోహన్ తోనే సాధ్యమైతోదని భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం మాపై ఎంతగానో ఉందని తెలిపారు..

# అందరివాడు అపధ్బాంధవుడు ధన్ పాల్ సూర్యనారాయణ ని భారీ మెజారిటీ తో గెలిపించండి








## MRPS జాతీయ అధ్యక్షులుమంద కృష్ణ మాదిగ

నిజామాబాద్, నవంబర్ 25 (సూర్య న్యూస్)

వినాయక్ నగర్ లోని బీజేపీ అభ్యర్థి ధన్ పాల్ సూర్యనారాయణ ప్రచారం లో భాగంగా %వీ=ూా% జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరైనారు ఈ సందర్బంగా మందకృష్ణ మాదిగ గారు మాట్లాడుతూ అందరివాడు ఆపద్బాంధవుడు నిజామాబాదు అర్బన్ అభ్యర్థి ధన్ పాల్ సూర్యనారాయణ గారిని భారీ మెజార్టీతో గెలిపించారగలరని కోరుతున్నాను మాదిగలను అన్ని పార్టీలు మోసం చేశారు 30సంవత్సరాలనుండి ఒకే జెండా కింద పనిచేస్తూ మీ అందరి అండదండల తో నల్ల జెండా వేసుకొని పోరాడిన ఢిల్లీ చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నపుడు నన్ను పట్టించుకోలేదు %ూజ% వర్గీకరణ కోసం ఎన్నో సంవత్సరాలనుండి పోరాటం చేస్తున్న జాతి భవిషత్తు బిడ్డల భవిషత్తు కోసం పోరాటం చేశాను కాంగ్రెస్ కి ఓటేయేకండి సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ని ఎన్నిసార్లు కల్సిన అధికారంలో ఉన్నప్పుడు మనల్లి పట్టించుకోలేదు ఈ రోజు సాక్షత్తు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు మనకోసం హైద్రాబాద్ వచ్చి %ూజ% వర్గీకరణ కు అనుకూలంగా ఉన్నాము అని మాటిచ్చారు వారు నిలబెట్టుకుంటారు కెసిఆర్ నన్ను 2 సార్లు జెల్లో పెట్టారు తెలంగాణ ఉద్యమ సమయం లో నేను అండగా ఉన్నాను అటువంటిది నన్ను జెల్లో పెట్టారు పోరాటం చేసింది మనం అణచివేసింది మనల్లి అవసరమా కెసిఆర్ మనకు కెసిఆర్ మంత్రి వర్గం లో మాదిగ బిడ్డలు ఒక్కరైనా ఉన్నారు అన్నివర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్న కాంగ్రెస్, %దీ=ూ% లకు ఓటయకండి తెలంగాణ కోసం మాదిగ పిల్లలు ఎంతో పోరాటం చేశారు పోరాటాల గద్దెనెక్కిన కెసిఆర్ ఈ రోజు నన్ను మన ఉద్యమాన్ని అణచివేసింది కెసిఆర్ గుర్తుపెట్టుకోండి సోదరులారా పోరాటం గుర్తింపు ఇవ్వన్ని పార్టీలు కాంగ్రెస్, %దీ=ూ% పార్టీ లు గుర్తు పెట్టుకోండి మనల్లి అక్కున చేర్చుకున్న పార్టీ బీజేపీ అందుకోసం బీజేపీ అభ్యర్థులను గెలిపించండి మన బాధలను కష్టాలను, మనకు అండగా ఉంటాను అన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం మాత్రమే గుర్తు పెట్టుకోవాలి మన జాతి కోసం మన దగ్గరికి వచ్చినవాళ్లు బీజేపీ నాయకులు నేను ఢిల్లీచుట్టూ కాంగ్రెస్, %దీ=ూ% ల నాయకుల దగ్గరికి వెళ్లిన బీజేపీ వాళ్ళు మన దగ్గరికి వచ్చారు ఇది గుర్తు పెట్టుకోండి కాంగ్రెస్, %దీ=ూ% మోసగాళ్లు బీజేపీ మన వాళ్ళలని అక్కున చేర్చుకోండి నేను సూర్యనారాయణ గారికోసం ఎంతో దూరం నుంచి మీ దగ్గరికి రావడం జరిగింది మాదిగ అందరు సూర్యనారాయణ గారి వెంట ఉండాలి పేద ప్రజల కష్టాల్లో, ఆదుకున్నది ధన్ పాల్ సూర్యనారాయణ గారు గుర్తు పెట్టుకోండి అర్థరాత్రి కష్టం వచ్చింది వంటే మనకు అండగా ఉంటాడు కబ్జాల కోరులని ఓడగట్టి నిజామాబాదు లో బీజేపీ ని గెలిపించండి మన బాధలు కష్టాలు తెలుసుకొని బీజేపీ ముందుకు వచ్చింది మనం అందరం బీజేపీ కి అండగా ఉండాలి రాబోయే రోజులు మనవే మన పిల్లల ఉద్యోగుల కోసం పోరాటం చేస్తున్న వాళ్ళ జీవితాలు బాగుండాలంటే కమలం గుర్తు కు ఓటయండి బీజేపీ అభ్యర్థి ని గెలిపించండి ఈ కార్యక్రమం లో జిల్లా బీజేపీ అధ్యక్షులు బస్వా లక్ష్మి నరసయ్య, %వీ=ూా% జిల్ల అధ్యక్షులు కనక ప్రమోద్, %ూజ% మోర్చా అధ్యక్షులు %దీ=% శివ ప్రసాద్, దళిత్ మోర్చా రాష్ట్ర నాయకులు లింగం పల్లి లింగం, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పడిగేలా వెంకటేష్, దళిత మోర్చా నాయకులు దసరాపు కుమార్, ఎడ్ల బాలకృష్ణ, గడ్డం రాజు, శ్రీ రామ్, పెద్ద ఏతున్న మాదిగ సోదరా, సోదరి మణులు పాల్గొన్నారు

## ఆర్మూర్ లో రౌడీ రాక్షస పాలన పోవాలే.. బాధితుల పక్షాన నిలుస్తా..భారీ మెజారిటీతో గెలిపించండి...ఓటర్లను అభ్యర్థించిన పైడి రాకేష్ రెడ్డి..



ఆర్మూర్ నవంబర్ 25 (సూర్యన్యూస్) ఆర్మూర్ నియోజకవర్గంలో కొనసాగుతున్న రౌడీ రాక్షస పాలన అంతం కావాలని బిజెపి అభ్యర్థి రాకేష్ రెడ్డి అన్నారు. పది సంవత్సరాలుగా అధికారంలో కొనసాగుతూ అభివృద్ధిని దూరంగా ఉంచిన జీవన్ రెడ్డిని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. అర్హులైన లబ్ధిదారులకు అందవలసిన సంక్షేమ పథకాలు అందించకపోవడమే కాకుండా బలహీనులపై అధికారం చెలాయిస్తూ ఇష్టం వచ్చిన రీతిలో బెదిరూప్పులకు పాల్పడుతున్నాడని విమర్శించారు. నిస్సహాయులపై జరుగుతున్న దాడులు ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. తమకు జరిగిన అన్యాయాలను ప్రశ్నించిన వారిపై దాడులకు దిగడం శోచనీయమన్నారు. పదేళ్లు సొంత ఆస్తులను కూడబెట్టుకోవడానికే సరిపోయిందని ఎద్దేవా చేశారు. గుట్టలు మింగిన జీవన్ రెడ్డి అసైన్డ్ భూములను సైతం వదిలిపెట్టలేదని ఆరోపించారు. వందల ఎకరాల భూములు ఏ రీతిగా సంపాదించాడో వివరాలు వెల్లడించాలని సవాల్ విసిరారు. ఆర్మూర్ పట్టణ నడిబొడ్డున ఆర్టీసీ స్థలంలో నిర్మించిన షాపింగ్ మాల్ కాంప్లెక్స్ సజీవసాక్షమని అన్నారు. నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి విషయంలో కానీ, ప్రభుత్వ పథకాలు అందే విషయంలో ఎమ్మెల్యేను అడిగే సాహసం చేయలేని దుస్థితి నెలకొందన్నారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో చేసిన పనుల్లో కమిషన్లతో కడుపు నింపుకున్నాడని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఏదేమైనా నియోజకవర్గ ప్రజలకు అండగా నిలిచేందుకు ముందుంటారని భరోసా ఇచ్చారు. ఆశీర్వదించండి భారీ మెజారిటీతో గెలిపిస్తే రుణం తీర్చుకునే అవకాశం కల్పించాలని అభ్యర్థించారు. అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తాను అని స్పష్టం చేశారు. అణగారిన వర్గాలు, దారిద్ర రేఖకు దిగనున్న కుటుంబాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతానన్నారు. బిజెపి రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని బిసి ముఖ్యమంత్రిని చేయడంలో కీలకంగా మారుతానని వివరించారు.

## బి అర్ ఎస్ లో చేరిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అన్నం భూమారెడ్డి.



ఇందూర్,నవంబర్25(సూర్య న్యూస్)నిజామాబాదు రూరల్ నియోజకవర్గం సిరికొండ మండలం కొండూరు గ్రామానికి చెందిన అన్నం రాంరెడ్డి శనివారం రూరల్ ఎం ఎల్ ఏ బాజిరెడ్డి నివాసములో ఎం ఎల్ ఏ రాంరెడ్డి కి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ కెసిఆర్,ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, పథకాలు మరియు బాజిరెడ్డి గోవర్ధన్ రూరల్ నియోజకవర్గని ఎంతో అభివృద్ధి చేసారని అందుకు పార్టీ లో చేరుతున్నట్లు తెలిపారు. బాజిరెడ్డి గోవర్ధన్ భారీ మెజారిటీ తో గెలిపించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమం లో బి అర్ ఎస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు అన్నం నారాయణ రెడ్డి, గాధరి మహిపాల్ రెడ్డి,చెల్లము నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సవాలను స్వీకరించలేని ప్రశాంత్ రెడ్డి బాల్కొండ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి.





## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్.

బాల్కొండ , నవంబర్ 25(సూర్య న్యూస్)కర్ణాటకలో పథకాలు అమలు కావట్లేదని బాల్కొండ నియోజకవర్గంలో తప్పుడు ప్రచారం చేస్తున్న ప్రశాంత్ రెడ్డి కర్ణాటక ఎమ్మెల్యే ఇక్కడ బాల్కొండకు వచ్చి సవాలు విసిరితే ఆ సవాలు స్వీకరించలేక పారిపోయి మళ్లీ తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ గారు తెలిపారు.ప్రశాంత్ రెడ్డి కి దమ్ము ఉంటే కర్ణాటక వెళ్లి అక్కడ కాంగ్రెస్ గ్యారంటీలు అమలు అవుతున్నాయో లేదో తెలుసుకోవాలని కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రదీప్ గారు స్వయంగా చూపిస్తారని తెలిపారు.ప్రశాంత్ రెడ్డి నోరు నోరు కాదని అదొక మోరి అని ముత్యాల సునీల్ కుమార్ గారు తెలిపారు.శుక్రవారం ఆయన బాల్కొండ మండలం ఇత్వార్ పేట్ , జలాల్ పూర్, నాగాపూర్ గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో ఐదు పథకాలను అమలు చేస్తుందని డిసెంబర్ 3న తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బంపర్ మెజారిటీతో గెలుస్తుందని తరువాత 100 రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని తెలిపారు.రైతులకు రెండు లక్షల రుణమాఫీ మూడు లక్షల వరకు వడ్డీ లేని రుణం ఇస్తామని, రైతు భరోసా ద్వారా ప్రతి సంవత్సరం ప్రతి రైతుకు ఎకరానికి 15000 పెట్టుబడి సాయం, రైతు కూలీలకు 12000 సాయం ప్రతి సంవత్సరం అందిస్తామని తెలిపారు.పసుపు పంటకు 12,000 మద్దతు ధర వరి పంటకు క్వింటాలుకు 500 బోనస్, ప్రతి పంటకు మద్దతు ధరలు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆడపిల్లలకు 500 కే గ్యాస్ సిలిండర్ అందిస్తామని మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళా ఖాతాలో ప్రతినెల 2500 రూపాయలు జమ చేస్తామని తెలిపారు.చేయూత పథకం ద్వారా వృద్ధాప్య పింఛను 4000 వికలాంగ పించను 6000 అందిస్తామని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి సంవత్సరంలో రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని 2024లో జాబ్ క్యాలెండర్ను ఇప్పటికే మేనిఫెస్టోలో ప్రకటించినట్లు ఆయన తెలిపారు.బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ప్రోత్సాహాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.విద్యా భరోసా పథకం ద్వారా చదువుకోవడానికి 5 లక్షల సాయం మరియు ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.పదేళ్లు టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేసిందని కోట్ల రూపాయల దోపిడీ చేసి తెలంగాణ ప్రజలను నిలువునా ఉంచారని తెలంగాణ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ ప్రజలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇచ్చి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు.ప్రశాంత్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని తప్పుడు ప్రచారాన్ని ప్రజలు ఆయన తెలిపారు కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన మాజీ మంత్రి మాండవ వెంకటేశ్వరరావు..



కంటేశ్వర్ నవంబర్ 25 ( సూర్య న్యూస్ )నిజామాబాదు రూరల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు.బోధన్ మండలంలోని భారీ బహిరంగ సభలో రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన మాజీ మంత్రి మాండవ వెంకటేశ్వరరావు.వారు మాట్లాడుతూ...మార్పు ఉండాలనే ఆలోచన తోనే కాంగ్రెస్ లో చేరడం జరిగింది.ఎవరి మీద నో కోపం తో తీసుకున్న నిర్ణయం కాదు ఇది.తెలంగాణ లో 60 ఏళ్ల పోరాటం,ఎంతో మంది త్యాగాల ఫలితమే తెలంగాణ తెలంగాణ తెచ్చిన అని చెప్పుకునే కెసిఆర్ 9 ఏళ్ల పాలనా చూస్తే ఉద్యోగా సంఘాలు,మేధావులు, విమర్శలు చేసే విదంగా తయారైంది.1200 మంది అమరుల కుటుంబాలను గుర్తించక పోవడం బాధాకరం.గతం లో ఎన్నో సార్లు కెసిఆర్ అడిగిన ముందుకు రాలేను సహచరుడిగా బీ ఆర్ ఎస్ లో చేరాను.గతం లో కెసిఆర్ ఆహ్వానము మేరకే గతంలో బీ ఆర్ ఎస్ లో చేరాను,కెసిఆర్ పూర్తిగా పరిపాలన గాడి తప్పింది పోరాడే,శక్తీ ని అణిచివేశాడు కాబ్బట్టే పార్టీ మారాను పోలీస్ యంత్రాంగని గుప్పిట్లో పెట్టుకున్నాడు.రైతంగాన్ని ఇబ్బంది పెట్టి 4 నుంచి 5 కిలోలు తరుగు తీయడం,అవినీతి అక్రమాలు జరుగుతున్నాయి.సివిల్ సప్లై అవినీతీ జరిగింది.ధరణి తో ఇబ్బంది పడుతున్న రైతులు, దీనితో అవినీతి పెరిగింది. ప్రణాళిక లేకుండా లిఫ్ట్ నిర్మించారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ డిజైన్ తప్పు ఇంకా 50వేల కోట్లు కావాలి కాళేశ్వరం ప్రాజెక్ట్ కి కావాలని బీ ఆర్ ఎస్ అంటుంది.దాని వాళ్ళ లాభం ఎవరికీ.జిల్లాలో గుత్క, అలిసాగర్ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసింది.మిషన్ కాకతీయ తో ఎంత సాగు నీరు వచ్చిందో బీ ఆర్ ఎస్ నాయకులు చెప్పాలి.పింఛన్లు కొత్తవాళ్లకు ఇవ్వలేదు రేషన్ కార్డులు ఇవ్వలేదు.ఊరికి 3 డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఇవ్వలేదు.దళిత బందు గ్రామానికి 10 ఇవ్వలేదు ధనిక రాష్టం లో 4లక్షల కోట్లు అప్పు ఎలా అయిందో చెప్పాలి.15వ తేది వచ్చిన ప్రభుత్వ ఉద్యోగులకి జీతాలు ఇవ్వలేని దుస్థితి నియోజకవర్గంకి ఎమ్మెల్యే లే సీఎం అని చెప్పి119 ఎమ్మెల్యే లను సీఎం లు గా చేశారు.ఎమ్మెల్యే లకు సమాచారం లేకుండా పోలీస్ స్టేషన్ లో కేసులు కూడా నమోదు చేయలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు.